నిస్వార్థంగా సేవ చేస్తున్న.. ఆశీర్వదించండి

మిర్యాలగూడ పట్టణంలో ప్రచారంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు, పక్కన పార్టీ రాష్ట్ర నాయకుడు అలుగుబెల్లి అమరేందర్‌రెడ్డి

- మిర్యాలగూడలో అద్భుతమైన ప్రగతి సాధించాం
- రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తా
- ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

మిర్యాలగూడ, నవంబర్ 23 : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా నిస్వార్థంగా సేవ చేస్తున్నా.. మరోమారు ఆశీర్వదించండి అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. గురువారం పట్టణంలోని బంగారుగడ్డ, ఏడుకోట్లతండా, భాగ్యనగర్ కాలనీ, రామచంద్రగూడెం ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రగతియాత్ర నిర్వహించారు. ఆయా కాలనీ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యేను శాలువాలతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. మహిళలు, యువతీ యువకులు అధిక సంఖ్యలో వచ్చి ఎమ్మెల్యే వెంట ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాస్కర్‌రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాతే మిర్యాలగూడ పట్టణం అభివృద్ధి చెందిందన్నారు. గత పదేండ్లుగా ముందెన్నడూ లేనంత అభివృద్ధి జరిగిందన్నారు. దాంతో పాటు అనేక మంది సంక్షేమ పథకాలు ద్వారా లబ్ధిపొందారన్నారు. అభివృద్ధిని ఇక ముందు కూడా కొనసాగించడానికి సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం మరోసారి అధికారంలోకి వచ్చేలా ప్రజలంతా ఆశీర్వదించాలని, అందుకోసం కారు గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఇప్పటి వరకు మిర్యాలగూడ పట్టణంలోని 29వ వార్డులో రూ.5.77కోట్లు, 30వ వార్డులో రూ.5.83కోట్లు, 31వ వార్డులో రూ.4.51కోట్లు, 12వ వార్డులో రూ.4.45కోట్లు, 13వ వార్డులో రూ.5.30 కోట్లతో వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్న విధంగా మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తామన్నారు. ఇప్పటికే అన్ని వర్గాల ప్రజలకు సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలు అమలు చేస్తూ భరోసా ఇస్తున్నారని, రాబోయే రోజుల్లో మరింత భరోసా కోసం బీఆర్ఎస్‌ను ఆశీర్వదించాలని కోరారు. ప్రజలు ఇచ్చిన బలంతో మిర్యాలగూడ పట్టణంలో అద్భుతమైన ప్రగతి సాధించామని, మరోసారి తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అలుగుబెల్లి అమరేందర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, కౌన్సిలర్లు కుర్ర చైతన్య, మాలోతు రాణిశ్రీను, తిరుమలగిరి స్వర్ణలతావజ్రం, మాజీ కౌన్సిలర్ మాజిద్, నాయకులు మస్తాన్, బాలెసాహెబ్, దయాకర్‌రెడ్డి, శ్రీనివాస్, చాంద్‌పాషా, కూనల గోపాలకృష్ణ, హబీబ్, మౌజంఅలీ, నాగభూషణం, జాని, ఫహీమొద్దీన్, సాధినేని శ్రీను, దినేశ్, నూనె రవికుమార్, పసునూరి రమేశ్, అమీరొద్దీన్, కోల నాగేందర్, శ్రీనివాస్‌రెడ్డి, కొల్లోజు వెంకటేశ్వర్లు, నేరెళ్ల బక్కయ్య, శ్రీహరి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రచారంలో పాల్గొన్న పట్టణ ప్రజలు

ఎమ్మెల్యే భాస్కర్‌రావుకు బొట్టుపెట్టి హారతి ఇస్తున్న మహిళ

సంక్షేమాన్ని కొనసాగించేందుకు బీఆర్ఎస్‌ను గెలిపించాలి

- రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి

అవంతీపురంలో ప్రచారం చేస్తున్న చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి

మిర్యాలగూడ రూరల్, నవంబర్ 23 : రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని కొనసాగించేందుకు రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావును మరో మారు గెలిపించాలని రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి కోరారు. మండలంలోని అవంతీపురంలో గురువారం మిర్యాలగూడ బీఆర్ఎస్ అభ్యర్థి భాస్కర్‌రావు గెలుపు కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సకల జనులకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అభివృద్ధిని కాంక్షించే ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటేసి భాస్కర్‌రావును గెలిపించాలని కోరారు. ఆయన వెంట ఆలగడప పీఏసీఎస్ చైర్మన్ రామకృష్ణ, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు సైదులు, సర్పంచ్ వెంకన్న, నాయకులు పద్మయ్య, మదార్, పొలిశెట్టి నాగయ్య ఉన్నారు.

దామరచర్లలో ప్రచారం

వాచ్యాతండాలో ప్రచారం నిర్వహిస్తున్న జడ్పీటీసీ లలిత

దామరచర్ల : మండలంలోని వాచ్యాతండా, బెట్టతండా, బొల్లిగుట్టతండాల్లో గురువారం జడ్పీటీసీ ఆంగోతు లలిత ముమ్మరంగా ప్రచారం చేపట్టారు. ఇంటింటికి వెళ్లి సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి పనులను వివరించారు. తండాలు మరింత అభివృద్ధి చెందేందుకు బీఆర్ఎస్ మిర్యాలగూడ ఎమ్మెల్యే అభ్యర్థి భాస్కర్‌రావును అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆమె వెంట సర్పంచ్ లావూరి శ్రీనూనాయక్, జానకిరాములు ఉన్నారు.

ఎమ్మెల్యే భాస్కర్‌రావుకు భారీ మెజార్టీ అందించాలి

- ఎమ్మెల్యే భాస్కర్‌రావు సతీమణి జయ

శాంతినగర్‌లో పచారం చేస్తున్న ఎమ్మెల్యే సతీమణి జయ

మిర్యాలగూడ, నవంబర్ 23 : గత పదేండ్లుగా ఎమ్మెల్యే భాస్కర్‌రావు మిర్యాలగూడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని.. ఈ అభివృద్ధిని కొనసాగించడానికి కారు గుర్తుకు ఓటు వేసి మరో మారు ఆశీర్వదించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు సతీమణి జయ ప్రజలను కోరారు. గురువారం పట్టణంలోని శాంతినగర్, హౌసింగ్‌బోర్డుకాలనీలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె వెంట ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు అన్నభీమోజు నాగార్జునాచారి, మాజీ కౌన్సిలర్ లింగారెడ్డి, నాయకులు నాగేంద్రాచారి, శ్రవణ్‌రెడ్డి, సక్రాంనాయక్, దుర్గాప్రసాద్, సాధనమ్మ పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు వివరించాలి

- బీఆర్ఎస్ నాయకుడు నల్లమోతు సిద్ధార్థ

సమావేశంలో మాట్లాడుతున్న నల్లమోతు సిద్ధార్థ

వేములపల్లి, నవంబర్ 23: బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి సీఎం కేసీఆర్ పాలనలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, మిర్యాలగూడ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని వివరించాలని బీఆర్ఎస్ నాయకుడు నల్లమోతు సిద్ధార్థ కోరారు. గురువారం మండలంలోని రావులపెంట, ఆమనగల్లు, సల్కునూరు, మంగాపురం గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు చేస్తున్న కృషిని ప్రజలకు వివరించాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలంతా కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే భాస్కర్‌రావు అధిక మెజార్టీతో గెలుపొందేలా కృషి చేయాలని కోరారు. పార్టీ మండలాధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సమావేశంలో సర్పంచులు దొంతిరెడ్డి వెంకట్‌రెడ్డి, అంకెపాక రాజు, సాయిని సైదులు, చిర్ర మల్లయ్యయాదవ్, ఎంపీటీసీలు గడ్డం రాములమ్మ, మేక లలిత, శ్రీరాంరెడ్డి, మాజీ ఏఎంసీ డైరెక్టర్ పేరాల కృపాకర్‌రావు, నాయకులు వెంకన్న, రవి, జయరాజు, ప్రసాద్, కోల పాపయ్య, చంద్రయ్య, కృష్ణ, ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

న్యాయ వ్యవస్థపై అవగాహన కల్పించాలి

- ఒకటో అదనపు జిల్లా న్యాయమూర్తి అమరావతి

సూర్యాపేటలీగల్, నవంబర్ 23 : న్యాయ వ్యవస్థ పనితీరుపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఒకటవ అదనపు జిల్లా న్యాయమూర్తి ఎన్.అమరావతి అన్నారు. జాతీయ న్యాయ దినోత్సవం సందర్భంగా గురువారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. న్యాయ వ్యవస్థపై నమ్మకం పెరిగేలా చూడాల్సిన బాధ్యత న్యాయమూర్తులు, న్యాయవాదులపై ఉన్నట్లుత తెలిపారు. కార్యక్రమంలో సూర్యాపేట సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పి.శ్రీవాణి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి జె.ప్రశాంతి, మండలి సభ్యులు జె.శశిధర్, అశోక్, డిఫెన్స్ కౌన్సిల్ వి.సత్యనారాయణపిళ్లై, పెండ్యం వాణి, న్యాయవాదులు వై.వెంకట బుచ్చేశ్వర్‌రావు, జి.రమాదేవితో పాటు ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | మాడ్గులపల్లి: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777196 | తొలుకట్ల: 9182777638